ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 08.04.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఫాస్ఫేట్, పొటాషియం ఎరువుల కోసం 41 వేల 534 కోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చేందుకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.
2. దేశవ్యాప్తంగా బొగ్గు, ఇంధన నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.
3. మానవరహిత గగన్‌యాన్ మిషన్‌కు సంబంధించి - అన్ని పనులు సజావుగా వేగవంతంగా సాగుతున్నాయని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ తెలిపారు.
4. ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఈరోజు ఢిల్లీలో జరిగే మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్టుతో తలపడుతుంది.

------------------------------

**REV CABINET-DECISIONS**

2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఫాస్ఫేట్, పొటాషియం ఎరువుల కోసం 41 వేల 534 కోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చేందుకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. న్యూఢిల్లీలో జరిగిన క్యాబినెట్ సమావేశం అనంతరం సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ నిర్ణయం వల్ల రైతులకు రాయితీపై, సరసమైన ధరలకే ఎరువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గత ఖరీఫ్ సీజన్‌తో పోలిస్తే ఈసారి సబ్సిడీని 4 వేల 317 కోట్ల రూపాయలు అదనంగా పెంచినట్లు చెప్పారు.

**S/B- Ashwini Vaishnaw**

అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల ధరలను దృష్టిలో ఉంచుకుని, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి సెప్టెంబర్ 30 వరకు ఈ సబ్సిడీ రేట్లు వర్తిస్తాయి. ప్రహ్లాద్‌పురా నుండి తోడి మోడ్ వరకు 41 కిలోమీటర్ల పొడవైన జైపూర్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో మొత్తం 36 స్టేషన్లు ఉంటాయని, దీని కోసం 13 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం, రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం ఉమ్మడి భాగస్వామ్యంతో అమలు చేస్తారు.

**S/B- Ashwini Vaishnaw**

**NSD**

**---------------------------**

**POSHAN PAKHWADA**

కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ రేపటి నుండి దేశవ్యాప్తంగా 8వ ఎడిషన్ 'పోషణ్ పఖ్వాడా - 2026'ను నిర్వహించనుంది. పోషకాహారం ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఆరోగ్యవంతమైన బిడ్డ బలమైన దేశానికి పునాది అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. పోషణ్ అభియాన్ అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి తల్లి  బిడ్డకు సమగ్ర పోషకాహారాన్ని అందించేలా చేసే ఒక ప్రజా ఉద్యమమని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది పోషణ్ పఖ్వాడా ఇతివృత్తం - "జీవితంలో మొదటి ఆరేళ్లలో మెదడు అభివృద్ధిని పెంపొందించడం". బాల్యదశ, ముఖ్యంగా మొదటి వెయ్యి రోజులు, మెదడు అభివృద్ధికి, శారీరక ఎదుగుదలకు  మొత్తం ఆరోగ్యానికి అత్యంత కీలకమని ఈ ఇతివృత్తం గుర్తిస్తుంది. ఆరేళ్ల వయస్సు నాటికే 85 శాతానికి పైగా మెదడు అభివృద్ధి జరుగుతుందని శాస్త్రీయ ఆధారాలు చెబుతున్నాయి, ఇది సరైన పోషకాహారం, స్పందించే సంరక్షణ  ప్రారంభ అభ్యాసం ప్రాముఖ్యతను తెలియజేస్తోంది. ఈ పఖ్వాడా సందర్భంగా, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా రాష్ట్రాలు  కేంద్రపాలిత ప్రాంతాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఇందులో తల్లులు, సంరక్షకులు, కుటుంబాలు, సమాజ సంస్థలు  స్థానిక సంస్థలు పాల్గొంటాయి.

**NSD**

---------------------------

**REV.INTER MINISTERIAL-BRIEFING**

దేశవ్యాప్తంగా బొగ్గు, ఇంధనం నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. పశ్చిమ ఆసియాలో నెలకొన్న పరిణామాల నేపథ్యంలో న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశం  అనంతరం బొగ్గు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సంజీవ్ కుమార్ కాస్సి మాట్లాడుతూ... పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం ఉన్నప్పటికీ, దేశంలో బొగ్గు ధరలు పెరగలేదని, తగినంత నిల్వలు ఉన్నాయని చెప్పారు.

**S/B- SANJAY KUMAR KASSI**

పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా LPG, పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉన్నాయని, సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోందని అన్నారు.

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ స్వాగతిస్తోందని, ఈ పరిణామం పశ్చిమ ఆసియాలో శాశ్వత శాంతికి దారితీస్తుందని, హార్మూజ్ జలసంధి ద్వారా అంతర్జాతీయ వాణిజ్యం, నౌకాయానం ఆటంకం లేకుండా సాగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

**S/B- RANDHIR JAISWAL**

**NSD**

---------------------------

**REV. KARNATAKA-ISRO**

"మానవరహిత గగన్‌యాన్ మిషన్"కు సంబంధించి - అన్ని పనులు సజావుగా సాగుతున్నాయని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ తెలిపారు. బెంగళూరులో జరిగిన అంతర్జాతీయ అంతరిక్ష సదస్సు సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన.... మొదటి మానవరహిత మిషన్ కోసం సన్నాహాలు వేగంగా జరుగుతున్నాయని, దీని షెడ్యూల్‌ను సరైన సమయంలో ప్రకటిస్తామని తెలిపారు. రాకెట్ కోసం క్రయోజెనిక్ ఇంజిన్‌ను సేకరించడం లేదా స్వయంగా అభివృద్ధి చేయడంపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని చెప్పారు.  రాబోయే

మూడు మానవరహిత మిషన్లు, ఒక మానవ సహిత గగన్‌యాన్ మిషన్‌లో – కృత్రిమ మేథ, మెషిన్ లెర్నింగ్, రోబోట్ల సహాయంతో ఆపరేషన్స్ బృందం పనిచేయాల్సి ఉంటుందని, ఇది మిషన్ విజయానికి ఎంతో దోహదపడుతుందని వివరించారు.

**NSD**

---------------------------

**JAISHANKAR-VISIT**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ రేపటి నుండి  ఈ నెల 12 వరకు మారిషస్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలలో పర్యటిస్తారు. తొలి విడతలో భాగంగా మారిషస్‌లో జరగనున్న 9వ హిందూ మహాసముద్ర సదస్సులో పాల్గొంటారు. మారిషస్ నాయకత్వంతో సమావేశమై, ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షిస్తారు. ఈ సదస్సు సందర్భంగా ఇతర దేశాల విదేశాంగ మంత్రులతో కూడా ఆయన సమావేశం అయ్యే అవకాశం ఉంది.

అనంతరం ఈ నెల 11, 12 తేదీల్లో ఆయన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో పర్యటిస్తారు.యూఏఈ నాయకత్వంతో సమావేశమయి అయ్యి, ఇరు దేశాల మధ్య ఉన్న సన్నిహిత సహకారాన్ని సమీక్షిస్తారు.

భారత్-యూఏఈ మధ్య ఉన్న 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' మరింత బలోపేతం చేయడంపై ఈ చర్చలు సాగుతాయి.

**NSD**

---------------------------

**IPL**

ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఈరోజు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

---------------------------

**IMD WEATHER**

అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. జార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా ఇటువంటి పరిస్థితులే ఉంటాయని ఆ శాఖ తెలిపింది. రేపటి వరకు అస్సాం, మేఘాలయ, జమ్మూ కాశ్మీర్, లడఖ్, మధ్యప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, ఒడిశా, పంజాబ్‌లలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

**NSD**

**---------------------------**

**WEST ASIA- UPDATE**

అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించిన కొద్ది గంటల్లోనే, దక్షిణ ఇరాన్‌లోని లావన్ రిఫైనరీలో పేలుళ్లు సంభవించాయి. అగ్నిప్రమాదం వల్ల ఈ పేలుళ్లు సంభవించాయని ఇరాన్ వార్తా సంస్థలు తెలిపాయి.

**NSD**

**---------------------------**

**GAURAV EP-1**
**8.4.26**
**REV CABINET-DECISIONS**

**Union Cabinet has approved 41 thousand 534 crore rupees nutrient-based subsidy for Phosphatic and Potassic fertilizers for Kharif season 2026. Briefing media in New Delhi after the Cabinet meeting, Information and Broadcasting Minister Ashwini**

**Vaishnaw said that the decison will ensure availability of fertilizers to farmers at subsidized, affordable and reasonable prices. He said, the subsidy is more than four thousand 317 crore rupees as compared to the subsidy given in the last Kharif season.**

**(S/B- Ashwini Vaishnaw)**

**In view of the recent trends in the international prices of fertilizers, government has approved the nutrient-based subsidy rates for Kharif 2026 effective from 1st April to 30th September this year on Phosphatic and Potassic fertilisers.**

The government has also given its nod to 41 kilometers long Jaipur Metro Phase-2 from Prahladpura to Todi Mod. Mr. Vaishnaw said, this will comprise 36 stations and over 13 thousand crore rupees will be spent on this project. The project will be implemented by Rajasthan Metro Rail Corporation Limited, a 50:50 joint venture of the Government of India and the Government of Rajasthan. The Phase-2 corridor will provide seamless connectivity to major activity nodes such as Sitapura Industrial Area, VKIA, Jaipur Airport, Tonk Road, SMS Hospital and Stadium, Ambabari and Vidhyadhar Nagar. It includes underground stations at the airport area.

**(S/B- Ashwini Vaishnaw)**

**The Cabinet Committee on Economic Affairs has also approved the revision of HPCL Rajasthan Refinery Limited project (HRRL) cost from 43 thousand 129 crore rupees to 79 thousand 459 crore rupees. Mr Vaishanw said, HRRL is an important project considering the growing energy needs and the petrochemical requirements of the Country. The project will lead to energy independence and reduce import dependence of petrochemical sector.**

**The Cabinet Committee on Economic Affairs also approved investment of over 26 thousand crore rupees for construction of Kamala Hydro Electric Project in Arunachal Pradesh. The estimated completion period for the project is 96 months. The power generated from the Project will strengthen power supply position in the state of Arunachal Pradesh, support in peak demand management, contribute to national grid balancing.**

**<><>DIPENDRA/SUPARNA/1749**

**GAURAV EP-I 08-04-2026**